
నమస్తే తెలంగాణ
Telangana Today
# నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 12 మార్చి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# ఇరుదేశాల శ్రేయస్సుకు 'మెగా' భాగస్వామ్యం



పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు

- మణిపూర్ రాష్ట్రంలో దాదాపు రెండు సంవత్సరాలుగా మైతీ, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో ఫిబ్రవరిలో మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేయడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది.

**ఎందుకు విధించారు?**




- రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు చివరిసారిగా సమావేశమైన ఆరు నెల్లోపు సమావేశమవ్వాలి. మణిపూర్‌లో చివరి అసెంబ్లీ సమావేశం ఆగస్టు 12, 2024న జరిగింది. దీంతో తదుపరి సమావేశానికి గడువు విధించారు. అయితే, ఫిబ్రవరి 9న ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో, ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ అజయ్ భల్లా రద్దు చేశారు. సీఎం రాజీనామా తర్వాత.. రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రాకపోవడంతో కేంద్రప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది.

**రాష్ట్రపతి పాలన విధింపు ప్రభావం**

- ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినప్పుడు ఆ రాష్ట్ర పరిపాలన రాష్ట్రపతి నియంత్రణలోకి వస్తుంది. రాష్ట్రపతి తన ప్రతినిధిగా, రాష్ట్ర పరిపాలనను నడిపించే బాధ్యతను గవర్నర్‌కు అప్పగిస్తారు.
- సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీలు చట్టాలు చేస్తాయి. కానీ, రాష్ట్రపతి పాలన సమయంలో, పార్లమెంటు రాష్ట్ర చట్టాలను రూపొందిస్తుంది.
- సమావేశాలు జరగకపోతే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయవచ్చు.
- రాష్ట్రపతి పాలన గరిష్ఠంగా 6 నెలల పాటు విధించబడుతుంది. కానీ, దీన్ని 3 సంవత్సరాల వరకు కూడా పొడిగించవచ్చు. దీనికి పార్లమెంటు అనుమతి అవసరం.

**ఏ పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధిస్తారు?**

- రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనప్పుడు, రాజ్యాంగం ప్రకారం పాలన సాగనప్పుడు, పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధిస్తుంది.
- శాంతిభద్రతలు విఫలమైనప్పుడు, ప్రభుత్వం మైనారిటీలోకి వచ్చి స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయలేనప్పుడు, అవినీతి, తిరుగుబాటు, విపత్తు లేదా ఇతర కారణాల వల్ల ప్రభుత్వం విఫలమైనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 355 ప్రకారం ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తారు.
- ఆర్టికల్ 365 ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పరిపాలనాపరమైన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించినప్పుడు ప్రధాని నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సిఫారసుల మేరకు రాష్ట్రపతి ఆర్టికల్ 356ను ప్రయోగించి సంబంధిత రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తారు.
- ఆర్టికల్ 356 (1) ప్రకారం రాష్ట్రపతి రాష్ట్రపతి పాలన ప్రకటనను జారీ చేస్తారు.
- ఆర్టికల్ 356 (2) ప్రకారం రాష్ట్రపతి పాలనను ఎప్పుడైనా రాష్ట్రపతి రద్దు చేయవచ్చు.

## భారత్-అమెరికా సంబంధాలు

- ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో వాషింగ్టన్‌లోని శ్వేత సౌధంలో సమావేశమై ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ, అక్రమ వలసలు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. రెండోసారి అమెరికాకు ట్రంప్ అధ్యక్షుడయ్యాక మోదీ తొలి అమెరికా పర్యటన ఇది.
- MAGA+MIGA=MEGA (మాగా+మిగా=మెగా): ట్రంప్ ఇచ్చిన మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్(మాగా) నినాదానికి అనుగుణంగా 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ 'మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్(మిగా) నినాదమిచ్చారు. అమెరికా, భారత్ కలిస్తే ఈ MAGA ప్లస్ MIGA ఇరు దేశాల శ్రేయస్సు కోసం MEGA భాగస్వామ్యంగా మారుతుందని మోదీ పేర్కొన్నారు.

**రక్షణ సంబంధాలు**

- ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలను మరింత విస్తరించేందుకు 21వ శతాబ్దంలో అమెరికా-భారత్ మధ్య రక్షణ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు చర్చలు జరిపారు.
- రక్షణ సహకార ఫ్రేమ్‌వర్క్: రానున్న దశాబ్దం కోసం ఇరుదేశాల మధ్య రక్షణ సహకార ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.
- లాక్‌హీడ్ మార్టిన్ F-35 లైటెనింగ్-II యుద్ధ విమానాలను మన దేశానికి విక్రయించేందుకు అమెరికా అంగీకరించింది.
- 26/11 ముంబయి ఉగ్రదాడి కేసు నిందితుడు తహవూర్ రాణాను భారత్‌కు అప్పగిస్తామని అమెరికా తెలిపింది.
- అమెరికా నుంచి అదనంగా ఆరు పీ-8ఐ దీర్ఘశ్రేణి సముద్ర నిఘా విమానాలను కొనుగోలు చేయాలన్న భారత ప్రతిపాదనను అమెరికా అంగీకరించింది.
- సీమాంతర ఉగ్రవాదంపై భారత్-అమెరికా సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి.
- భారత్-చైనా సరిహద్దుల్లో జరుగుతున్న ఘర్షణ పరిస్థితులు మెరుగుపడేందుకు అమెరికా మద్దతు భారత్‌కు ఉంటుందని ప్రకటించింది.
- భారత్-పశ్చిమాసియా-ఐరోపా ఆర్థిక నిర్మాణం విషయంలో పరస్పరం సహకరించుకోవాలని భారత్-అమెరికా నిర్ణయించుకున్నాయి.

**అక్రమ వలసలపై చర్చలు**

- అక్రమ వలసదారులను వెనక్కి తీసుకునేందుకు భారత్ సిద్ధం: అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారత పౌరులను వెనక్కి తీసుకునేందుకు భారత్ సిద్ధమని ప్రధాని మోదీ ప్రకటించారు. ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించేవారికి అక్కడ నివసించే హక్కు ఉండదని, ఇది ప్రపంచమంతటికీ వర్తిస్తుందని తెలిపారు.

**వాణిజ్య సంబంధాలు**

- మెగా వాణిజ్య ఒప్పందం మిషన్ 500: సుంకాల తగ్గింపుతోపాటు మార్కెట్ ప్రవేశాన్ని మరింత సులభతరం చేసేలా ద్వైపాక్షిక వాణిజ్యం విలువను 2030 కల్లా 50 వేలకోట్ల డాలర్లకు(ప్రస్తుత విలువతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువ) పెంచుకునేలా 'మిషన్ 500' పేరుతో కొత్త లక్ష్యం నిర్దేశించుకున్నాయి.
- ఈ దిశగా పరస్పర ప్రయోజనకర, బహుళరంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) సంప్రదింపులను 2025 చివరి కల్లా పూర్తిచేయాలని భావిస్తున్నాయి.
- రెండు దేశాల మధ్య సహకారానికి కీలక రంగాల్లో ప్రగతిశీల మార్పులకు తోడ్పడేందుకు యూఎస్-ఇండియా 'కంపాక్ట్' ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ పేరిట కొత్త కార్యక్రమానికి మోదీ, ట్రంప్ శ్రీకారం చుట్టారు.
- భారత్‌తో అమెరికా కలిగి ఉన్న దాదాపు నాలుగున్నర వేలకోట్ల డాలర్ల వాణిజ్య లోటును తగ్గించడానికి అమెరికా నుంచి భారత్ మరింత చమురు, గ్యాస్, మిలిటరీ హార్డ్‌వేర్‌లను కొనుగోలు చేసేందుకు అంగీకారానికి ఇరుదేశాలు వచ్చాయి.
- వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు అమెరికా కొత్త ప్రతిపాదనను తీసుకురాగా భారత్ అందుకు అంగీకరించింది.
- జాతీయ ప్రయోజనాలు, ఉద్యోగాల సృష్టికి ప్రాధాన్యమిస్తూ వాణిజ్య బంధాన్ని బలోపేతం చేసుకోవాలని మోదీ-ట్రంప్ నిర్ణయించారు.
- ట్రంప్ 1.0 హయాంలో భారత్-అమెరికా మినీ వాణిజ్యం ఒప్పందం: ట్రంప్ 1.0 హయాంలోనే భారత్-అమెరికా మినీ వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి.

## ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లుకి ఆమోదం

- భారతదేశంలో పెరిగిపోతున్న అక్రమ వలసలను అరికట్టేందుకు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ 2025 బిల్లుకి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

**ముఖ్యాంశాలు**

- నాలుగు పాత చట్టాలు కొత్త చట్టం కిందకే: ప్రస్తుతం, అక్రమ వలసలు అడ్డుకునేందుకు విదేశీయులకు సంబంధించి అమలులో ఉన్న 1920లో పాస్‌పోర్ట్ (ఎంట్రీ ఇన్‌టు ఇండియా) యాక్ట్, 1939లో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్, 1946లో ఫారినర్స్ యాక్ట్, 2000లో ది ఇమ్మిగ్రేషన్ (క్యారియర్స్ లయబిలిటీ) యాక్ట్ వంటి చట్టాలను సవరించి కొత్త చట్టంలో చేర్చాలని కేంద్రప్రభుత్వం యోచిస్తుంది.
- ఒక విదేశీయుడు నకిలీ పత్రాలను ఉపయోగించి భారతదేశంలోకి ప్రవేశిస్తే, అతన్ని దేశం నుంచి బహిష్కరించడమే కాకుండా, రెండు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అంతేకాదు అదనంగా, రూ. లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు జరిమానా కూడా విధించవచ్చు.
- ప్రస్తుతం భారతదేశంలోకి నకిలీ పాస్‌పోర్ట్‌తో అక్రమంగా ప్రవేశించే వారికి గరిష్ఠంగా ఐదేళ్ల నుంచి ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 50,000 వరకు జరిమానా విధిస్తారు.




- చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ లేదా వీసా లేకుండా ఒక విదేశీయుడు భారతదేశంలోకి ప్రవేశిస్తే, అతనికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు.
- కొత్త చట్టం ప్రకారం, ఒక విదేశీ పౌరుడికి చెల్లుబాటు అయ్యే వీసా లేదా పాస్‌పోర్ట్ లేకపోతే, అతన్ని భారతదేశానికి తీసుకువచ్చే వ్యక్తి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాంటి వ్యక్తిపై ఇమ్మిగ్రేషన్ అధికారులు రూ.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు.
- ఉన్నత విద్య కోసం భారతదేశంలోని ఏదైనా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే ఏ విదేశీ విద్యార్థి అయినా సరే వారి సమాచారాన్ని విదేశీయుల నమోదు అధికారులకు అందించాల్సి ఉంటుంది. విదేశీ పౌరులకు దేశంలో అందుబాటులో ఉన్న ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, వైద్య సంస్థలకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది.
- ఒక విదేశీయుడు నిర్దేశించిన వీసా గడువుకి మించి భారతదేశంలో ఉండిపోయి, వీసా నియమాలను ఉల్లంఘించిన లేదా ఏదైనా నిషేధిత ప్రాంతాన్ని సందర్శించిన, వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ. 3 లక్షల వరకు జరిమానా కొన్ని సందర్భాల్లో రెండూ అనుభవించాల్సి ఉంటుంది.
- ప్రతిపాదిత బిల్లు ప్రకారం, విదేశీ పౌరులను భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించడానికి, భారతదేశం విడిచి వెళ్లమని ఆదేశించడానికి అతని బయోమెట్రిక్ డేటాను నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.
- ఈ కొత్త బిల్లు చట్టరూపం దాల్చితే, భారతదేశ సరిహద్దుల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చు. అక్రమంగా ప్రవేశించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల దేశంలో భద్రతా వ్యవస్థ మరింత ప్రభావవంతంగా మారుతుంది. వీసా నిబంధనలను ఉల్లంఘించే వారిని అరికట్టవచ్చు.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### పవర్‌గ్రిడ్‌లో...

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 28
- పోస్టులు: ఫీల్డ్ సూపర్‌వైజర్
- అర్హతలు: సంబంధిత విభాగంలో డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 25
- వెబ్‌సైట్: https://www.powergrid.in

### యూపీఎస్సీ..

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 46
- పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్, గూడ్స్ ఇన్‌స్పెక్టర్
- విభాగాలు: కంప్యూటర్ సైన్స్, జువాలజీ, హిస్టరీ, జాగ్రఫీ తదితరాలు
- దరఖాస్తు: మార్చి 27
- వెబ్‌సైట్: https://upsconline. gov.in

### ఏఏఐలో...

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 83
- పోస్టులు: జూనియర్ ఎగ్జిక్యూటివ్
- విభాగాలు: హెచ్‌ఆర్, ఫైర్ సర్వీసెస్, అఫీషియల్ లాంగ్వేజ్
- దరఖాస్తు: మార్చి 18
- వెబ్‌సైట్: www.aai.aero

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-డి, హైకోర్ట్ : సైన్స్ అండ్ టెక్నాలజీ జనరల్ నాలెడ్జ్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పార్లమెంటరీ వ్యవస్థకు ఎందుకు ప్రాధాన్యం ఇచ్చారు?

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

## పార్లమెంటరీ వ్యవస్థ



**1. భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించి కింది ప్రకటనలను గమనించండి.**
ఎ. అధికరణ 74 , 75 కేంద్రంలోని పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించినది
బి. అధికరణ 163, 164 రాష్ట్రంలో పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించినది
పై ప్రకటనల్లో ఏవి సరైనవి/ సరైనది?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**2. కింది వాటిలో పార్లమెంటరీ నమూనాను అనుసరించే దేశాలు ఏవి?**
ఎ. బ్రిటన్ బి. జపాన్
సి. యూఎస్ఏ
సరైన ఎంపికను గుర్తించండి.
1. ఎ, బి 2. ఎ, సి
3. బి, సి 4. పైవన్నీ

**3. పార్లమెంటరీ వ్యవస్థను క్యాబినెట్ వ్యవస్థగా వర్ణించినవారు?**
1. క్రాస్‌మాన్ 2. మాకింతోష్
3. ఐవర్ జెన్నింగ్ 4. పైవేవీ కాదు

**4. ప్రధానమంత్రికి ఉపయోగించే పదం 'ప్రైమస్ ఇంటర్ పెరస్' అర్థం ఎమిటి?**
1. సమానుల్లో మొదటి వారు
2. ఆధిపత్య నాయకుడు
3. ఎన్నికైన ప్రతినిధి 4. పైవన్నీ

**5. అధ్యక్ష తరహా ప్రబలంగా ఉన్న దేశాలు?**
ఎ. యూఎస్ఏ బి. బ్రెజిల్
సి. కెనడా
సరైనవి ఎంచుకోండి?
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. పైవన్నీ

**6. భారతదేశంలోని పార్లమెంటరీ ప్రకటనలు పరిశీలించండి?**
ఎ. రాష్ట్రపతి నామమాత్ర అధికారి
బి. ప్రధానమంత్రి వాస్తవ అధికారి
సి. మంత్రి మండలి ప్రధానమంత్రికి సలహాలివ్వాలి
సరికాని ప్రకటనను గుర్తించండి.
1. సి 2. ఎ, బి
3. పైవన్నీ 4. పైవేవీ కావు

**7. భారత ప్రధానమంత్రిని ఎవరు నియమిస్తారు?**
1. ఉపాధ్యక్షుడు 2. అధ్యక్షుడు
3. లోక్‌సభ స్పీకర్
4. ప్రధాన న్యాయమూర్తి

**8. మంత్రి మండలి లోక్‌సభ విశ్వాసం కోల్పోతే ఏం జరుగుతుంది?**
1. ప్రధానమంత్రిని తొలగిస్తారు
2. మంత్రి మండలి తొలగింపు
3. పార్లమెంట్ రద్దు
4. పైవేవీ కావు

**9. మంత్రి మండలి రాజ్యంలోని ఏ అధికారణ ప్రకారం లోక్‌సభకు బాధ్యత వహిస్తుంది?**
1. అధికరణ 72 2. అధికరణ 74
3. అధికరణ 75 4. అధికరణ 78

**10. సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రి మండలి దేని ఆధారంగా పనిచేస్తుంది?**
1. రాష్ట్రపతి ఉత్తర్వులు
2. సంకీర్ణ భాగస్వాముల ఏకాభిప్రాయం
3. న్యాయ సమీక్ష
4. స్పీకర్ ఆదేశాలు

**11. భారత పార్లమెంటరీ వ్యవస్థలో మంత్రుల సభ్యత్వానికి సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.**
ఎ. పార్లమెంట్ సభ్యుడు కాకుండా మంత్రిగా నియమించబడలేరు
బి. సభ్యత్వం లేకుండా 6 నెలలు మంత్రిగా కొనసాగవచ్చు
పై వాటిలో సరైనవి/ సరైనది ఎంచుకోండి.
1. ఎ, బి 2. బి
3. సి 4. పైవేవీ కావు

**12. మంత్రి మండలికి సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.**
ఎ. మంత్రి మండలి- గోప్యతా ప్రమాణం చేస్తుంది
బి. ప్రధానమంత్రి గోప్యతా ప్రమాణం చేయిస్తాడు
సి. ప్రధానమంత్రికి గోప్యతా ప్రమాణం రాష్ట్రపతి చేయిస్తాడు
సరికాని ప్రకటన/ప్రకటనలను గుర్తించండి?
1. ఎ, బి 2. బి
3. బి, సి 4. పైవన్నీ

**13. భారత పార్లమెంటరీ వ్యవస్థలో మంత్రి మండలికి, అధికార పక్షానికి నాయకత్వ పాత్ర ఎవరు పోషిస్తారు?**
1. రాష్ట్రపతి 2. ప్రధానమంత్రి
3. లోక్‌సభ స్పీకర్ 4. ఉపరాష్ట్రపతి

**14. లోక్‌సభ రద్దుకు సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.**
ఎ. ప్రధానమంత్రి రద్దు చేస్తారు
బి. రాష్ట్రపతి సిఫారసు అవసరం
సరికానిది/సరికానివి ఎంచుకోండి?
1. బి 2. ఎ, బి
3. ఎ 4. పైవేవీ కావు

**15. మంత్రి మండలి అధికారిక కార్యకలాపాలు, నిర్ణయాలు ఏ సూత్రం ఆధారంగా పని చేస్తాయి?**
1. గోప్యత సూత్రం 2. పారదర్శకత
3. సమానత్వ సూత్రం
4. అసమాన అధికార సూత్రం

**16. అధ్యక్ష తరహా ప్రభుత్వంలో అధ్యక్షుడు ఎలా వ్యవహరిస్తాడు?**
ఎ. రాష్ట్ర అధినేతగా
బి. ప్రభుత్వాధినేతగా
సి. కాంగ్రెస్ స్పీకర్
సరైన ప్రకటన/ప్రకటనలు ఎంచుకోండి?
1. ఎ, బి, సి 2. ఎ
3. బి, సి 4. ఎ, బి

**17. సాధారణంగా అధ్యక్ష తరహా ప్రభుత్వంలో అధ్యక్షుడిని ఎలా ఎన్నుకుంటారు?**
1. ప్రత్యక్ష ఎన్నికలు
2. పరోక్ష ఎన్నికలు
3. సుప్రీంకోర్టు కాలేజీ ద్వారా
4. కాంగ్రెస్ ద్వారా

**18. యూఎస్ఏలోని అధ్యక్ష తరహా ప్రభుత్వంలో క్యాబినెట్ గురించి వివరణ గమనించండి.**
ఎ. సలహా సంస్థ
బి. రాష్ట్రపతి నియమిస్తాడు
సి. వీరిని సెక్రటరీ అంటారు
డి. వీరు కాంగ్రెస్ (పార్లమెంట్)కు బాధ్యత వహిస్తారు.
సరికాని ప్రకటన/ప్రకటనలను గుర్తించండి?
1. డి 2. ఎ, బి
3. ఎ, సి 4. పైవన్నీ

**19. అమెరికా అధ్యక్షుడు, అతని సెక్రటరీలు (కార్యదర్శులు)..?**
ఎ. కాంగ్రెస్‌కు బాధ్యత వహిస్తారు
బి. కాంగ్రెస్ సభ్యులు
సి. కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కాలేరు
సరైన ప్రకటనలు/ ప్రకటన గుర్తించండి?
1. ఎ, బి 2. సి
3. ఎ, సి 4. పైవన్నీ

**20. కింది వాటిలో అమెరికన్ అధ్యక్ష తరహా వ్యవస్థ సూత్రం ఏమిటి?**
1. సామాజిక బాధ్యత సూత్రం
2. అధికారాల విభజన సూత్రం
2. పార్లమెంటరీ ఆధిపత్య సూత్రం
4. న్యాయ సమీక్ష సూత్రం

**21. అమెరికా అధ్యక్షుడి అధికారాలకు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
ఎ. ప్రతినిధుల సభను రద్దు చేయగలడు
బి. కాంగ్రెస్‌కు బాధ్యత వహిస్తారు
సరైన ప్రకటనను గుర్తించండి?
1. ఎ, బి 2. ఎ, బి కాదు
3. ఎ 4. బి

**22. పార్లమెంటరీ వ్యవస్థ గొప్ప ప్రయోజనం ఏమిటి?**
1. న్యాయ వ్యవస్థ ద్వారా నియంత్రణ
2. కార్య, శాసన సామరస్యం
3. న్యాయ పారదర్శకత
4. శాసన సభపై కార్యనిర్వాహక ఆధిపత్యం

**23. పార్లమెంటరీ వ్యవస్థలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఎలా ఏర్పడుతుంది?**
1. మంత్రులు రాష్ట్రపతికి సమాధానం ఇస్తారు
2. మంత్రులు పార్లమెంట్‌కు సమాధానం ఇస్తారు
3. కార్యనిర్వాహకుడు స్వతంత్రంగా ఉంటాడు
4. మంత్రులపై నియంత్రణ లేదు

**24. పార్లమెంటరీ వ్యవస్థ నిరంకుశత్వాన్ని ఎలా అడ్డుకుంటుంది?**
1. భిన్న వ్యక్తుల మధ్య అధికారం పంపిణీ చేసి
2. ఒకే వ్యక్తికి అధికారం ఇచ్చి
3. పార్లమెంటుకు అధికారం ఇచ్చి
4. న్యాయ వ్యవస్థకు అధికారం ఇచ్చి

**25. అధికార పార్టీ మెజారిటీ కోల్పోతే ఏం జరుగుతుంది?**
1. ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు
2. కొత్త ఎన్నికలు
3. ప్రధాని అధికారంలో కొనసాగుతారు
4. పార్లమెంట్ రద్దవుతుంది

**26. భారతదేశంలో శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ మధ్య సంబంధానికి సంబంధించి కింది ప్రకటనలను గుర్తించండి.**
ఎ. కార్యనిర్వాహక వ్యవస్థ శాసన వ్యవస్థలో భాగం
బి. కార్యనిర్వాహక వ్యవస్థ శాసన వ్యవస్థ నుంచి స్వతంత్రం
సి. రెండు శాఖల మధ్య వైరుధ్యం ఉంటుంది
సరికాని ప్రకటన/ప్రకటనలు గుర్తించండి?
1. బి, సి 2. పైవన్నీ
3. పైవేవీ కావు 4. ఎ, బి

**27. పార్లమెంటరీ వ్యవస్థలో భద్రతాయుతమైన ప్రభుత్వాన్ని కింది లక్షణాల్లో ఏది నిర్వహిస్తుంది?**
ఎ. మంత్రులు జవాబుదారీగా ఉంటారు
బి. ప్రశ్నోత్తరాల సమయం
సరైన ప్రకటనలను గుర్తించండి?
1. ఎ, బి 2. ఎ
3. బి 4. ఎ, బి కాదు

**28. పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించి కింది వాటిని గమనించండి.**
1. స్థిరమైన ప్రభుత్వం అందిస్తుంది
2. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు
3. మంత్రుల పదవీ కాలం స్థిరంగా ఉంటుంది
సరికాని ప్రకటన/ప్రకటనలు గుర్తించండి?
1. సి 2. ఎ, బి, సి
3. ఎ, బి 4. ఎ, సి

**29. పార్లమెంటరీ వ్యవస్థలో విధాన రూపకల్పనకు సంబంధించి ప్రకటనలను పరిశీలించండి?**
ఎ. దీర్ఘకాల విధానాలు తయారు చేస్తారు
బి. పాలక వర్గం మారినా విధానాలు అలాగే ఉంటాయి
సరైన ప్రకటనలను గుర్తించండి?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**30. పార్లమెంటరీ వ్యవస్థలో అధికార పార్టీ సంపూర్ణ మెజారిటీ కలిగి ఉన్నప్పుడు..?**
ఎ. మంత్రివర్గం నిరంకుశం అవుతుంది
బి. మంత్రివర్గం ప్రజాస్వామ్యంగా సమతుల్యంగా ఉంటుంది
సి. మంత్రివర్గం నిర్ణయాలు వేగంగా తీసుకోలేదు
పై ప్రకటనల్లో సరైన వాటిని గుర్తించండి.
1. ఎ 2. ఎ, సి
3. బి, సి 4. ఎ, బి

**31. పార్లమెంటరీ వ్యవస్థలో అధికారులకు సంబంధించి కింది ప్రకటనలు పరిశీలించండి.**
ఎ. స్పష్టమైన అధికార విభజన ఉంది
బి. క్యాబినెట్ ఆధిపత్యం ఉంటుంది
సి. రెండు శాఖలు స్పష్టంగా స్వతంత్రంగా పని చేస్తాయి
సరైన ప్రకటన/ ప్రకటనలు గమనించండి
1. ఎ, బి, సి 2. బి, సి
3. బి 4. ఎ, బి

**32. పరిపాలన దక్షతకు పార్లమెంటరీ వ్యవస్థ ఎందుకు అనుకూలంగా లేదు?**
ఎ. మంత్రులు తమ రంగాల్లో నిష్ణాతులు కారు
బి. మంత్రులను ప్రధాని ఎక్కడి నుంచైనా తీసుకోవచ్చు
సి. మంత్రులు అధిక సమయం పార్లమెంటరీ కార్యకలాపాలకు కేటాయిస్తారు
సరైన ప్రకటనలు ఎంచుకోండి?
1. ఎ, బి 2. ఎ, సి
3. ఎ, బి, సి 4. బి, సి

**33. రాజ్యాంగ నిర్మాతలు బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థను ఎందుకు ఎంచుకున్నారు?**
ఎ. పాలనా సుపరిచితం
బి. అధికార స్థిరత్వం
సి. భారత అనుకూలమైనది
సరైన ప్రకటనలు ఏవి?
1. ఎ, సి 2. ఎ, బి
3. బి, సి 4. ఎ, బి, సి

**34. ప్రభుత్వం స్థిరత్వం, బాధ్యతను అందించాలి. ఈ సందర్భంలో కింది ప్రకటనలు పరిశీలించండి.**
ఎ. బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థ అధిక స్థిరత్వం అందిస్తుంది
బి. అమెరికన్ అధ్యక్ష వ్యవస్థ అధిక బాధ్యతను ఇస్తుంది
పై ప్రకటనల్లో సరైనవి ఎన్నుకోండి?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**35. పార్లమెంటరీ వ్యవస్థకు ఎందుకు ప్రాధాన్యం ఇచ్చారు?**
ఎ. విభేదాల నివారణ
బి. మరింత స్థిరత్వం
సరైన వాటిని గుర్తించండి?
1. బి 2. ఎ
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 3 | 4.1 | 5.1 |
| 6. 1 | 7. 2 | 8. 2 | 9.3 | 10.2 |
| 11.2 | 12.2 | 13.2 | 14.2 | 15.1 |
| 16.4 | 17.1 | 18.1 | 19.1 | 20.2 |
| 21.2 | 22.2 | 23.2 | 24.1 | 25.1 |
| 26.1 | 27.1 | 28.1 | 29.4 | 30.1 |
| 31.3 | 32.2 | 33.1 | 34.4 | 35.2 |

**ఆర్. అనిల్ నాయక్**
విషయనిపుణులు
పాలిటీ
ఫోన్ :8247106807

